స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 99 | గురువారం, 27 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 99 | THURSDAY, AUGUST 27, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## మత్స్యకారులు క్షేమం

- పశ్చిమ బెంగాల్‌లో ఏడుగురూ సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ
- బోటు ఎలా తప్పిపోయింది? ఏ మార్గంలో వెళ్లింది? అన్ని కోణాల్లో పరిశీలన
- మత్స్యకారుల భద్రతకు సిఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత

6లో..



# నేపాల్‌లో ప్రకృతి విధ్వంసం

## 95మంది మృతి.. 500 మందికిపైగా గల్లంతు!

- నేపాల్‌లో ఆకస్మిక వరదల బీభత్సం
- నేపాల్-టిబెట్ సరిహద్దుల్లోని భోటేకోశీ నదికి పోటెత్తిన వరద
- వారిలో 105మంది భారతీయులు?
- వరదల తీవ్రతకు వంతెనలు, రహదారులు, డజనుకు పైగా జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసం
- హెలికాప్టర్లతో సహాయక చర్యలను ముమ్మరం చేసిన నేపాల్ సైన్యం

నేపాల్‌లో ఆకస్మిక వరదలు పెను విధ్వంసాన్ని సృష్టించాయి. టిబెట్ సరిహద్దుల్లో ఉద్భవించిన ఈ మెరుపు వరదల్లో చిక్కుకుని ఇప్పటివరకు 95 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 500 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో 105 మంది భారతీయులున్నట్లు అధికారులు వెల్లడించారు. రసువా, ధాడింగ్, నువాకోట్ జిల్లాల్లో వరద తీవ్రతకు వంతెనలు, రహదారులు, డజనుకు పైగా జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. బాధితుల సహాయార్థం భారత రాయబార కార్యాలయం అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. నేపాల్ సైన్యం హెలికాప్టర్లతో సహాయక చర్యలను ముమ్మరం చేసింది. మిగతా 2లో..



# ఘోర ప్రమాదం

- కోదాడ వద్ద ఆగివున్న లారీని ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు
- ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికుల దుర్మరణం
- మృతులంతా ఏపీకి చెందిన వారిగా గుర్తింపు
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్
- తక్షణ సహాయక చర్యలకు ఆదేశం
- బస్సు ప్రమాద ఘటనపై ఏపీ మంత్రుల దిగ్భ్రాంతి
- అధికారులతో ఆరా తీసిన పవన్ కళ్యాణ్

2లో..






## గ్లోబల్ సమ్మిట్ 2.0కు

# పటిష్ట కార్యాచరణ



- భారీగా పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా నిర్వహణ
- తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్ ఏర్పాటు
- అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- ప్రజాభవన్‌లో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష

హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026' ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. బుధవారం ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగించాలన్నారు. డిసెంబర్‌లో జరగనున్న సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్ షోలు నిర్వహించి పెట్టుబడి దారులను ఆకర్షించాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సవిక్షలు నిర్వహించాలని, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను టైమ్‌లైన్ ప్రకారం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

## జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా

# 'సంజీవని..'

- కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ
- ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం
- వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, (వార్త వేదిక సూర్య):

వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన 'సంజీవని ప్రాజెక్టు'ను జనవరి 1నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చన్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్టాలు అనుసరించేలా 'సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని సీఎం సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం 'సంజీవని ప్రాజెక్ట'పై ముఖ్యమంత్రి అధికారులతో సవిక్షించారు. కుప్పం నియోజక వర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. సమీక్షలో సీఎం మాట్లాడుతూ.. 'ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, మిగతా 2లో..



# కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు..

- గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

5లో..

# ఉత్కంఠగా కాంగ్రెస్ పాలిటిక్స్

- డిపూటీ సిఎం భట్టి విక్రమార్కతో కొండ మురళి భేటీ
- మా కూతురు సుస్మిత వ్యాఖ్యలతో మాకెలాంటి సంబంధం లేదు
- కాంగ్రెస్ పార్టీని వీడేదీ.. లేదని స్పష్టీకరణ

2లో..



## 22ఎను వెంటనే

# తొలగించాలి

- లేకుంటే సచివాలయం ముట్టడిస్తాం
- భూకబ్జాల హైదరాబాద్ బ్రాండ్‌కు దెబ్బ
- రేవంత్ ప్రభుత్వం భూ అమ్మకాలతో బిజీ
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములన్నీ మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 99
గురువారం 27 ఆగస్టు, 2026

# జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని..'

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టా లి. సమర్థవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించే లా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొ బైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్య వస్థను తీర్చిదిద్దాలి.' అని చెప్పారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సవిక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారు లు వివరించారు. చిత్తూరులో నమోదైన ఫలి తాల ప్రకారం... హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం కేసులు నియంత్రణలోకి వచ్చినట్టు తేలిందన్నారు. డయాబెటిస్ కేసుల్లో 16 శాతం కేసుల తీవ్రత తగ్గిందన్నారు. అలాగే, ప్రైమరీ హెల్త్‌కేర్ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైనట్టు వెల్లడిం చారు. సంజీవని సేవలపై పౌరుల అభిప్రా యాలను తెలుసుకునేందుకు నిర్వహించిన సర్వేలో 91 శాతం మంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవ స్థను తీర్చిదిద్దుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సవిక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడెపైనే తమ్ముడికి రక్షాబంధనం

### మహబూబాబాద్ జిల్లా కంటతడి పెట్టించిన ఘటన

కురవి, ఆగస్టు 26 (వార్త వేది సూర్య):

రాఖీ పండుగకు తమ్ముడికి రక్షాబంధనం కట్టి, మిఠాయి తినిపించాలని ఆశపడిన ఆ అకకు విధి తీరని విషాదాన్ని మిగిల్చింది. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన మోటపోతుల రమేశ్ (34) బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన అంతిమయాత్రలో భాగంగా దింపుడుగళ్లెం వద్దకు మృతదేహాన్ని తీసుకురాగా.. రమేశ్ అక ధనలక్ష్మి తన తమ్ముడిని చూసి గుండెలవిసేలా రోదించింది. పుట్టెడు దుఃఖంతో పాడెపై ఉన్న తమ్ముడి చేతికి రాఖీ కట్టింది. రమేశ్ తండ్రి పదిరోజుల క్రితం మృతి చెందాడు. ఆయన దశదినకర్మ గురువారం నిర్వహించాల్సి ఉండగా.. ఇంతలోనే రమేశ్ మృతి చెందడం కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. గతంలో రమేశ్ తమ్ముడు కూడా అనారోగ్యంతో మృతిచెందినట్టు బంధువులు తెలిపారు.

# 22ఏను వెంటనే తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)


అమ్ముకుంటూ.. భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22'ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమీషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22'ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22'ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో 22'ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బ్రోకర్లకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వొద్దని.. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత బీఆరఎస్‌దేనని హరీశ్ రావు పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది. కేపీహెచ్‌బీ ఎసఆరఎసఏ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సెక్షన్ 22ఏ తీసుకొచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రజలు కేంద్రంగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. అదే రేవంత్ పాలనలో భూములు కేంద్రంగా పరిపాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు, 24 గంటల కరెంటు అందించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని కేసీఆర్ తపన పడ్డారని చెప్పారు. కేసీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని అన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చారని తెలిపారు. దేశానికే తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని పేర్కొన్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్, హరియాణాలను తలదన్ని, దేశంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తుచేశారు. పైసా పైసా కూడబెట్టి ఇల్లు కట్టుకుంటే కాజేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాత్రికి రాత్రి భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గుండెవిద చెయ్యేసుకుని ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు హైడ్రా వస్తదో.. ఎప్పుడు సెక్షన్ 22ఏ వస్తదో అని భయంలో బతుకుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ లో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని హరీశ్‌రావు కొనియాడారు. యావత్ దేశం హైదరాబాద్ వైపు చూసేలా కేసీఆర్ చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మంటగలిసి పోయిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డివి తుగ్లక్ నిర్ణయాలు అని విమర్శించారు. అవసరం పడి అమ్ముకుందామంటే ఎవరైనా కొనే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. అమెరికాలో ఉన్న మనవాళ్లు ఇక్కడ ఇండ్లు కొనడం ఆపేశారని తెలిపారు. పైసలుంటే అమెరికాలోనే పెట్టుబడులు పెట్టుకుంటున్నారని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని హరీశ్‌రావు తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను ఈ జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. కాలనీలకు కాలనీలు 22ఏ జాబితాలోకి వెళ్లాయని అన్నారు. 98 శాతం భూములను తీసేశామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని అన్నారు. సెక్షన్ 22 ఏ కారణంగా చాలామందికి లోన్లు రాలేదని తెలిపారు. ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు బాధపడాలని ప్రశ్నించారు. సెక్షన్ 22ఏ పెట్టింది విరే.. తీసేయాల్సింది కూడా విరే అని స్పష్టం చేశారు. ప్రజలు ఎందుకు దరఖాస్తులు పెట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాలని నిలదీశారు. వి తప్పునకు ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు దరఖాస్తులు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాలని ప్రశ్నించారు. విరే చేసిన తప్పునకు ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని అడిగారు. తప్పు చేసింది విరు.. సరిదిద్దుకోవాల్సింది కూడా విరేనని పునరుద్ఘాటించారు. ప్రజల నుంచి 30 శాతం కమిషన్లు గుంజుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి బ్రోకర్లు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏజెంట్లు కాలనీల్లో తిరుగుతున్నారని తెలిపారు. ప్రజలు ఒక్క రూపాయి కూడా బ్రోకర్లకు ఇవ్వద్దని సూచించారు. వి ఆస్తులను కాపాడి వికు అప్పగించే బాధ్యత మాది అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి అసెంబ్లీ మొదలవుతుందని తెలిపారు. అసెంబ్లీలో సెక్షన్ 22ఏపై పోరాడతామని పేర్కొన్నారు. కబ్జాదారులే ధర్నాలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం మెడలు వంచి వికు న్యాయం చేసే బాధ్యత మాపై ఉందని చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రెటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఉత్కంఠగా కాంగ్రెస్ పాలిటిక్స్

హైదరాబాద్, ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్‌లో రాజకీయాలు ఉత్కంఠ రేపుతున్నాయి. క్రమశిక్షణ కమిటీ నివేదిక అందిన తరవాత కొండామురళి రంగంలోకి దిగారు. నేరుగా ఆయన డిప్యూటి సిఎం భట్టిని కలిశారు. అయితే సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు. తాము కాంగ్రెస్‌ను వీడేది లేదని మంత్రి కొండా సురేఖ భర్త, ఆ పార్టీ నేత కొండా మురళి అన్నారు. ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా మురళి సమావేశమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాల నేపథ్యంలో కీలక నేతలు భేటీ కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పుడే వీరంతా ఎందుకు భేటీ అయ్యారన్నది చర్చ జరుగుతోంది. అనంతరం కొండా మురళి విడియాతో మాట్లాడారు. కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించలేదు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు. నా బిడ్డ ఎ'లాన్'ఎ ప్రకారం వ్యాఖ్యలు చేసింది. ఎ'లాన్'బి ఏమిటో నాకు తెలియదు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏవి మాట్లాడను' అని కొండా మురళి వ్యాఖ్యానించారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు. సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. 'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు. ఉత్తమ్ కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా వెళ్లిపోయారు. తాను సిఎంకు, పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డి హావిలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది.





# ఘోర రోడ్డు ప్రమాదం

సూర్యాపేట/అమరావతి, (వార్త వేదిక సూర్య):


సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారు ఎన్టీఆర్ జిల్లా తేలప్రోలుకు చెందిన యాసారపు చిన్ని (32), విజయవాడకు చెందిన మేరీ జ్యోత్స్న (29), నాగేంద్రబాబు (21), సురవరపు షకీనా, భావన, లక్ష్మిగా గుర్తించారు. ఐరన్ సామగ్రితో రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో.. ఐరన్ షీట్స్ బస్సులోకి చొచ్చుకెళ్లాయి. దీంతో నిద్రమత్తులో ఉన్న ప్రయాణికుల తలలో గుచ్చుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద ఘటన తర్వాత బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 9గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. ఆరుగురి మృతదేహాలు ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట కలెక్టర్, జిల్లా ఎస్పీ కోదాడ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు. కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించడం పట్ల క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యతగా బస్సుల యాజమాన్యం వ్యవహరించాలని సూచించారు.

## కళ్ల ముందే నా భార్య చనిపోయింది: ప్రయాణికుడు

తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదం గురించి బస్సులో ప్రయాణిస్తూ.. తృటిలో ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణికుడు చెప్పిన మాటలు వింటే కన్నీళ్లు రాక మానవు. హైదరాబాద్ నుండి ఏలూరు వెళ్తుండగా కోదాడ మండలం దుర్గాపురం స్టేజి వద్ద ఈ ప్రమాదం జరిగింది. టీ బ్రేక్ తీసుకున్న అనంతరం బస్సు తిరిగి ప్రారంభమైన గంటలోపే ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు బస్సులో ప్రయాణిస్తున్న ఓ క్షతగాత్రుడు చెప్పాడు. వెనుక సీట్లో తన భార్య కూర్చుందని, ప్రమాదంలో ఆమె మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే ముందు సీట్లలో కూర్చున్న ప్రయాణికులు కూడా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగిందని క్షతగాత్రుడు ఆరోపిస్తున్నాడు. ప్రమాదం జరిగిన వెంటనే పెద్దపెద్ద ఇనుప రాడ్లు బస్సులోని ప్రయాణికులపై పడటంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయని, ఆ గాయాల కారణంగానే కొంతమంది ప్రాణాలు కోల్పోయారని చెప్పాడు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ఆరుగురి ప్రాణాలను బలితీసుకుందని ప్రయాణికులు చెబుతున్నారు.

## బస్సు ప్రమాద ఘటనపై ఏపీ మంత్రుల దిగ్భ్రాంతి

సూర్యాపేట జిల్లాలోని కోదాడ సవిపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడం బాధాకరమని తెలిపారు. ఈ ఘటనకు గల కారణాలను అధికారుల ద్వారా పవన్ తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో మరో 11 మంది తీవ్రంగా గాయపడగా, నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర అధికారులతో ఏపీ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడంపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారికి నివాళులు అర్పిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడంపై ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల భద్రతా ప్రమాణాలు, డ్రైవర్ల అప్రమత్తత విషయంలో రాజీ పడకూడదని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించేలా అధికారులు మరింత కఠినంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రయాణికుల భద్రతే అత్యంత ప్రాధాన్యంగా అన్ని బస్సుల యాజమాన్యం, డ్రైవర్లు వ్యవహరించాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు.ఈ బస్సు ప్రమాదంపై ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. డీసీఎం కంటైనర్‌ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొనడంతో ఆరుగురు మృతిచెందిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నుంచి ఏలూరు వస్తుండగా ఈ బస్సు ప్రమాదానికి గురైంది. సూర్యాపేట పోలీసులతో ఏలూరు పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నారు. మృతులు, క్షతగాత్రులు వివరాల కోసం అధికారులు ఆరా తీస్తున్నారు.



# నేపాల్‌లో పెను విలయం

ఖాట్మండ్, ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య):

నేపాల్‌లో బుధవారం ఉదయం అకస్మాత్తుగా ముంచుకొచ్చిన వరదలు అనేక మందిని పొట్టనపెట్టుకున్నాయి. 105 మంది భారతీయులు కూడా ఈ విపత్తులో గల్లంతయ్యారు. ఓ అంచనా ప్రకారం 1500 మంది గల్లంతయ్యారని అంటున్నారు. చైనాతో సరిహద్దుకు సవిపంలోని రసువా జిల్లాలోని భోటే కోశీ నదిలో ఒక్కసారిగా వరద పోటెత్తడంతో తీరంలోని అనేక గ్రా?మాలు కొట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో నేపాల్‌కు దిగువన ఉన్న బిహార్, యూపీ రాష్ట్రాలు కూడా అప్రమత్తమయ్యాయి. మరోవైపు, ఈ అకస్మిక వరదలకు కారణం ఏంటో తెలుసుకునేందుకు నేపాల్ అధికారులు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. ఆకస్మిక వరదలు కేవలం గంటల వ్యవధిలోనే విరుచుకుపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఒక్కసారిగా భారీ స్థాయిలో కుండపోత వర్షం కురిసినా, లేదా నదీప్రవాహానికి అడ్డుగా ఉండే కొండచరియలు విరిగి పడిన సందర్భాల్లో కూడా ఆకస్మిక వరదుల దిగువన ఉన్న ప్రాంతాలను ముంచెత్తుతాయి. కొండల్లోని మంచు కరగడంతో ఏర్పడే గ్లేషియల్ సరస్సులు అస్థిరమై ఒక్కసారిగా కిందకు దూసుకొచ్చిన సందర్భాల్లో కూడా లోతట్టు ప్రాంతాలను ఆకస్మిక వరదలు ముంచెత్తుతాయి. అంతెత్తున ఉండే కొండల నుంచి కిందకు వేగంగా దూసుకొచ్చే నీటి ప్రవాహానికి తన దారిలో ఉన్న అన్ని నిర్మాణాలను నేలమట్టం చేయగల శక్తి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, రసువా జిల్లాలో వర్షాలకు అవకాశం తక్కువని అక్కడి వాతావరణ శాఖ ముందే అంచనా వేసింది. కానీ నేపాల్‌కు ఎగువన ఉన్న టిబెట్‌లో భారీ వర్షం కురిసిన విషయం శాటిలైట్ చిత్రాల్లో బయటపడ్డట్టు జాతీయ విడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ విషయమై తమను ముందస్తుగా హెచ్చరించడంలో చైనా విఫలమైందని ఇప్పటికే నేపాల్ జర్నలిస్టు ఒకరు నెట్టింట తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిమాలయాల్లో ఉన్న నేపాల్‌లో భారీ పర్వతాలు, వాటి నుంచి కిందకు వేగంగా దూసుకొచ్చే నదులతో ఎల్లప్పుడూ ముప్పు పొంచి ఉంటుంది. ముఖ్యంగా వానాకాలంలో కురిసే వర్షాల కారణంగా కొండ కోనల్లో పోటెత్తే వరదలు చూస్తుండగానే మహోగ్రరూపం దాలుస్తాయి. ఇది చాలదన్నట్టు వాతావరణ మార్పులు పరిస్థితులను మరింత జటిలం చేస్తున్నాయి. భూతాపం పెరుగుతుండటంతో నేపాల్‌లోని కొండలపై మంచు కరిగిపోతోంది. హిమనదాలు కనుమరుగు అవుతున్నాయి. ఫలితంగా కొండలపై భారీ గ్లేషియల్ సరస్సులు ఏర్పడుతున్నాయి. కొండప్రాంతాలు సహజంగా అస్థిరంగా ఉంటాయి. ఇలాంటి ప్రాంతాల్లో కొండచరియుల విరిగిపడ్డా లేక కాస్త ఎక్కువ వర్షం కురిసినా సరస్సులు కట్టలు తెంచుకుని దిగువనున్న ప్రాంతాలను



ముంచెత్తే అవకావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా నేపాల్‌లో భారీ వర్షాలు అలజడి సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదలు ఊళ్లను ముంచెత్తుతున్నాయి. ఉద్ధృతంగా ప్రవహించిన భోటేకోశీ నది నువాకోట్, ధాడింగ్ జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. టిబెట్ వైపు నుంచి వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా పలు ఊళ్లు, బ్రిడ్జిలు, ప్రాజెక్ట్‌లు నీటిలో కొట్టుకుపోయాయి. వరద బీభత్సం కారణంగా బుధవారం ఉదయం రసువా జిల్లాలో 1000 మంది నీటిలో కొట్టుకుపోయారని అధికారులు అంచనా వేస్తున్నారు. వరదలో కొట్టుకుపోయిన వారిలో 105 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు మొదలయ్యాయి. అధికారులు 15 హెలికాప్టర్లను రంగంలోకి దించారు. సహాయక సిబ్బంది బుసి, తుసు ప్రాంతాల్లో 20 మందిని రక్షించారు. గాయపడ్డ వారిని మచిలి ట్రైనింగ్ క్యాంప్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే వారు వెంటనే అక్కడినుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు ఇప్పటి వరకు 8 మృతదేహాలను నీటినుంచి స్వాధీనం చేసుకున్నారు.



## భారీగా ఆస్తి, ప్రాణ నష్టం.. దెబ్బతిన్నఇళ్లు, రోడ్లు, వంతెనలు, హైడ్రోపవర్ ప్రాజెక్టులు

మెరుపు వరదలపై నేపాల్ ఎంబసీ బుధవారం సాయంత్రం కీలక ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. నేపాల్‌లో భారీ వరదలు సంభవించాయని, వరదల్లో భారీగా ఆస్తి, ప్రాణ నష్టంతో పాటు పలువురు గల్లంతయ్యారని వెల్లడించింది. ఇళ్లు, రోడ్లు, వంతెనలు, హైడ్రోపవర్ ప్రాజెక్టులకు భారీ నష్టం జరిగిందని పేర్కొంది. నేపాల్ భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపట్టాయని తెలిపింది. దిగువ ప్రాంతాలకు వరద ముప్పుపై నేపాల్ ప్రభుత్వం అలర్ట్ చేసిందని వెల్లడించింది. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొంది. విదేశీ సాయం అవసరంపై ఖాట్మాండు నుంచే నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. భారత్‌తో సమన్వయానికి సిద్ధంగా ఉన్నామని నేపాల్ ఎంబసీ స్పష్టం చేసింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ.. నేపాల్ ప్రధాని బాలెన్ షాతో బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. మెరుపు వరదల కారణంగా జనం ప్రాణాలు కోల్పోవటంపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. వరద పరిస్థితులపై ఆరా తీశారు. అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని మోదీ భరోసా ఇచ్చారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో బుధవారం ఓ పోస్టు పెట్టారు.

## నేపాల్ ప్రధానికి మోడీ ఫోన్

న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ.. నేపాల్ ప్రధాని బాలెన్ షాతో బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. మెరుపు వరదల కారణంగా జనం ప్రాణాలు కోల్పోవటంపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. వరద పరిస్థితులపై ఆరా తీశారు. అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని మోదీ భరోసా ఇచ్చారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో బుధవారం ఓ పోస్టు పెట్టారు. పోస్టులో.. 'ప్రధాన మంత్రి బాలేంద్ర షాతో మాట్లాడాను. నేపాల్‌లో సంభవించిన వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేశాను. ఈ కష్టసమయంలో నేపాల్‌లోని సోదర సోదరీమణులకు భారతదేశ ప్రజలు అండగా ఉంటారు. నేపాల్‌కు సాధ్యమైనంత వరకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి భారతదేశం సిద్ధంగా ఉంది. సహాయక, రక్షణ చర్యలపై మా బృందాలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తున్నాయి' అని పేర్కొన్నారు. ఉద్ధృతంగా ప్రవహించిన భోటేకోశీ నది నువాకోట్, ధాడింగ్ జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. టిబెట్ వైపు నుంచి వచ్చిన మెరుపు వరదల కారణంగా పలు ఊళ్లు, బ్రిడ్జిలు, ప్రాజెక్టులు నీటిలో కొట్టుకుపోయాయి. వరద బీభత్సం కారణంగా బుధవారం ఉదయం రసువా జిల్లాలో 1000 మంది నీటిలో కొట్టుకుపోయారని అధికారులు అంచనా వేస్తున్నారు. వరదలో కొట్టుకుపోయిన వారిలో 105 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది.



# రంగారెడ్డి

# 22ఏ భూముల సమస్యపై ఉధృత పోరాటానికి సిద్ధం





## ప్రజల పట్టా భూములను 22ఏ జాబితాలో చేర్చడం అన్యాయం: మాధవరం కృష్ణారావు

**ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడతాం**

**అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం**

**ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండాలి...గుదిబండగా మారకూడదు..మాజీ మంత్రి హరీష్ రావు**

కూకట్‌పల్లి, ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య) :
కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ఎన్‌ఆర్‌ఎస్‌ఏ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 22ఏ భూముల సమస్యపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్ తదితరులు పాల్గొని బాధితులతో భూసమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పట్టా భూముల్లో నివసిస్తూ, అన్ని చట్టబద్ధమైన ఆధారాలు కలిగి ఉన్న ప్రజల ఆస్తులను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజల ఆస్తుల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. 22ఏ జాబితాలో చేర్చిన భూముల కారణంగా అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. తమ భూములకు సంబంధించిన పట్టాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ఆధారాలు ఉన్నప్పటికీ వాటిని 22ఏ జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు తమ ఆస్తులను విక్రయించుకోలేక, బదలాయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, అవసరమైతే తాను ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమని మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని తెలిపారు.

**ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండాలి**

జయప్రకాశ్ నారాయణ్ లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ.. "ప్రభుత్వం అంటే ప్రజలకు అండగా ఉండాలి.. కానీ ప్రజలకు గుదిబండగా మారకూడదు" అని అన్నారు. అన్ని చట్టబద్ధమైన ఆధారాలు ఉన్న భూములను 22ఏ జాబితాలో ఎలా చేర్చుతారని ప్రశ్నించారు. భూముల విషయంలో ప్రజలను అనవసరమైన ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. అధికారులు కూడా సమస్యను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ హయాంలో మౌలిక వసతుల అభివృద్ధి హరీశ్‌రావు మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తాగునీరు, విద్యుత్, రహదారులు, పార్కులు, ప్రజా రవాణా, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలిచామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా ప్రజల భూముల విషయంలో వివాదాలకు దారితీసే నిర్ణయాలు తీసుకుంటోందని నాయకులు విమర్శించారు. 22ఏ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి. ప్రజల భూముల విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి, 22ఏ జాబితాలో చేర్చిన భూములను సమగ్రంగా పరిశీలించాలని నాయకులు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన పట్టా భూములను 22ఏ జాబితా నుంచి తొలగించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఐక్యంగా పోరాడతామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబేహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు తదితర శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, భూ బాధితులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, మూట గోపాల్ మూట జైసింహ

**జాతీయ చేనేత అధ్యక్షులు - చిక్క దేవదాసు**

**సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్**

సికింద్రాబాద్, ఆగస్టు 26(వార్త వేదిక సూర్య)
ఈ రోజు హైదరాబాద్ తార్నాక నాన్ టీచింగ్ ఫంక్షన్ హాల్ లోని బత్తుల లావణ్య, లవ కుమార్ కుమార్తె సంగీత బొడ్డుల సరిత లక్ష్మణ్ కుమారుడు రామ్ ప్రసాద్ తోని ఘనంగా శుభకార్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు చిక్క దేవదాసు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ పలువురు సంఘ నేతలతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రెసిడెంట్ కత్తుల సుదర్శన్, జనరల్ సెక్రెటరీ కల్లేపల్లి రాజు, మంద ఈశ్వర్, చింతకింది మల్లేష్, కొండ కిషోర్, కాశి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం -- అభివృద్ధే ధ్యేయం

**కాటేదాన్ గణేష్ నగర్‌లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శ్రీకారం**

రాజేంద్రనగర్, ఆగస్టు 26 ( వార్త వేదిక సూర్య ) :



మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ గణేష్ నగర్‌లో డ్రైనేజీ, సీసీ రోడ్డు అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గల్లీని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను చేపడుతున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ధనుంజయ, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, సానెం నర్సింగ్ గౌడ్, నిరంజన్, లక్ష్మయ్య, గుప్త, గడ్డం సత్యనారాయణ, బాస శ్రీను, గట్టయ్య, యేసు, హరి రామ్, లక్ష్మారెడ్డి, యాదయ్య, ఆంజనేయులు తదితరులతో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు.

## హైదర్‌గూడలో రోడ్ల సమస్యకు పరిష్కారం

**- వర్షపు నీటి పైప్‌లైన్‌తో పాటు సీసీ రోడ్డు నిర్మాణం.. స్థానికుల హర్షం**

రాజేంద్రనగర్, ఆగస్టు 26 ( వార్త వేదిక సూర్య ) :



హైదర్‌గూడలోని బాలాజీ మిఠాయి బండార్ సమీప కాలనీలో చాలా రోజులుగా వర్షపు నీరు నిలిచి పోవడంతో పాటు పైప్‌లైన్ సమస్య, రోడ్లపై గుంతల కారణంగా స్థానిక ప్రజలు, కాలనీవాసులు, వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. సమస్య పరిష్కారం కోసం స్థానికులు పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు స్పందించి వర్షపు నీటి పారుదల కోసం పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతో పాటు బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్, సాబాధ విజయ్‌కుమార్, రాచూరి రాజశేఖర్, రాజ్‌కుమార్, బీట్కూ రి సతీష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, సాయితేజతో పాటు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## గణేష్ ఆగమన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్**

సికింద్రాబాద్, ఆగస్టు 26(వార్త వేదిక సూర్య)
మారుతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 06వ తేదిన సాయంత్రం 06 గంటల నుంచి 09 గంటల వరకు నిర్వహించబోయే గణేశ్ ఆగమన్ కార్యక్రమాన్ని బౌద్ధనగర్ డివిజన్ మాజీ వార్డు మెంబర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి సంఘ నేతలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# ప్రవక్త మహమ్మద్ బోధనలు ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక




## జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్, పట్వారీ శశిధర్

కూకట్ పల్లి, ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య) :
శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఖాజా నగర్‌లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ బోధనలు ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం, సేవా స్ఫూర్తికి ప్రతీకలని అన్నారు. ఆయన చూపిన మార్గం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అన్ని మతాలు, వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే సమాజంలో శాంతి, సామరస్యం మరింత బలోపేతమవుతాయని తెలిపారు.

మత సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించే ఇలాంటి వేడుకలు సమాజంలో ఐక్యతకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, మానవత్వం, పరస్పర గౌరవంతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మత పెద్దలు గౌస్ భాయ్, ఇస్మాయిల్, ఖైసర్, నవాజ్, షౌకత్ అలీ మున్నా, రెహ్మాన్, మున్నా, అలాగే శ్రీను నాగభూషన్, నారాయణ, రవీందర్, లక్ష్మణ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, టీం పట్వారీ సభ్యులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## దేవరకొండ పట్టణం""తీజ్"" ఉత్సవ ఊరేగింపులో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్

దేవరకొండ ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య ):-



గిరిజన సంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ పాల్గొని ప్రకృతి దేవతకు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కేతావత్ బీల్యా నాయక్ మాట్లాడుతూ గిరిజన యువతులు,యువకులు ప్రకృతినే దైవంగా భావించి పుట్ట మట్టి తీసుకొచ్చి అందులో విత్తనాలు వేసి మొలకలు వచ్చే వరకు 9రోజులపాటు నిష్ఠతో పూజలు చేసి భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేస్తే కోరుకున్న కోరికలు తీరుతాయని నమ్ముతారని ఆ నమ్మకాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారని అన్నారు ఇంతటి పవిత్ర పూజా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం కలిగించిందని అన్నారు. తీజ్ పండుగ సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేనావత్ కిషన్ నాయక్ తో పాటు గిరిజన సంఘాల నాయకులు గిరిజన యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు

# నేడు గ్రామ, వార్డు సభల్లో ఓటర్ల జాబితాను పరిశీలించాలి

**- పేరు, వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలకు దరఖాస్తు చేసుకోవాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

రాజేంద్రనగర్, ఆగస్టు 26 ( వార్త వేదిక సూర్య ) :
ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లాలోని గ్రామాలు, వార్డుల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజలు ఈ సభలకు తప్పనిసరిగా హాజరై ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా, పారదర్శకంగా రూపొందించడమే ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామ, వార్డు సభల వద్ద సంబంధిత బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉండి ఓటర్ల జాబితా వివరాలను ప్రజలకు తెలియజేస్తారని పేర్కొన్నారు. పేరు, వివరాలను పరిశీలించుకోవాలి : ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సభలకు హాజరై ఓటర్ల జాబితాలో తమ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా తమ పేరు జాబితాలో నమోదైందా, పేరు మరియు ఇంటి పేరు సక్రమంగా ఉన్నాయా, వయస్సు, లింగం, చిరునామా, పోలింగ్ కేంద్రం వివరాలు సరిగ్గా ఉన్నాయా, కుటుంబ సభ్యులందరి పేర్లు నమోదయ్యాయా అనే అంశాలను పరిశీలించు కోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి : అర్హత ఉన్నప్పటికీ ఓటర్ల జాబితాలో పేరు నమోదు కాకపోయినా, ఇప్పటికే నమోదైన పేరులో తప్పులు ఉన్నా, చిరునామా మారినా లేదా ఇతర వివరాల్లో మార్పులు అవసరమైనా సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి : అర్హత ఉన్నప్పటికీ ఓటర్ల జాబితాలో పేరు నమోదు కాకపోయినా, ఇప్పటికే నమోదైన పేరులో తప్పులు ఉన్నా, చిరునామా మారినా లేదా ఇతర వివరాల్లో మార్పులు అవసరమైనా సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. యువ ఓటర్లు ప్రత్యేకంగా పరిశీలించాలి : 18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన యువత తమ పేరు ఓటర్ల జాబితాలో నమోదైందో లేదో ప్రత్యేకంగా పరిశీలించుకోవాలని సి. నారాయణ రెడ్డి కోరారు. కుటుంబంలో కొత్తగా ఓటు హక్కు పొందిన యువత ఉంటే వారి పేర్లు కూడా జాబితాలో ఉన్నాయా లేదా కుటుంబ సభ్యులు పరిశీలించుకోవాలని తెలిపారు. అలాగే నివాస ప్రాంతం మారిన ఓటర్లు తమ ప్రస్తుత చిరునామాకు సంబంధించిన పోలింగ్ కేంద్రంలో పేరు నమోదై ఉందో లేదో సరిచూసుకోవాలని సూచించారు. తప్పులు, అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలి :

ఓటర్ల జాబితాలో పేరు లేకపోవడం, ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉండటం, మరణించిన వ్యక్తుల పేర్లు కొనసాగడం, తప్పు చిరునామా లేదా ఇతర వివరాలు నమోదై ఉండటం వంటి అంశాలను గుర్తిస్తే వెంటనే సంబంధిత బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం సరిచేయడమే ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనదని, దీనిని కేవలం అధికారుల బాధ్యతగా భావించకుండా ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి కోరారు.

ఈ నెల 27న నిర్వహించే గ్రామ, వార్డు సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు, లోపాలు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత బూత్ స్థాయి అధికారులకు తెలియజేసి అవసరమైన సవరణలకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## నాగర్‌కర్నూల్



## జడ్చర్లలో ఘనంగా గరుడ వస్త్ర సిల్క్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

### ఎంపీ డీకే అరుణ, మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, సినీ యాంకర్ సుమ కనకాల హాజరు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య):



జడ్చర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గరుడ వస్త్ర సిల్క్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలమూరు ఎంపీ డీకే అరుణ, మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ప్రముఖ సినీ యాంకర్ సుమ కనకాల ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు.

ఈ సందర్భంగా గరుడ వస్త్ర సిల్క్స్ షాపింగ్ మాల్‌ను ముఖ్య అతిథులు ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్‌లో వివిధ రకాల వస్త్రాలు, సిల్క్ చీరలు, ఫ్యాషన్ దుస్తులు అందుబాటులోకి తీసుకురావడం పట్ల నిర్వాహకులను వారు అభినందించారు. జడ్చర్ల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఒకే చోట నాణ్యమైన వస్త్రాలు అందుబాటులో ఉండేలా మాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

నిర్వాహకులకు శుభాకాంక్షలు

గరుడ వస్త్ర సిల్క్స్ షాపింగ్ మాల్‌ను విజయవంతంగా నిర్వహిస్తూ వినియోగదారుల ఆదరణ పొందాలని, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఎంపీ డీకే అరుణ, మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, సినీ యాంకర్ సుమ కనకాల ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాల్ నిర్వాహకులకు వారు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, స్థానికులు, మాల్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు. ప్రముఖులు రావడంతో ప్రారంభోత్సవ ప్రాంగణంలో సందడి నెలకొంది.

## తార్నాకలో విదేశీ మద్యం స్వాధీనం

హైదరాబాద్,ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య)::

నగరంలోని తార్నాక ప్రాంతంలో నిర్వహించిన దాడుల్లో భారీగా డిఫెన్స్ మద్యం బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం స్వాధీన పరుచుకుంది. మొత్తం 67 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. వీటి విలువ రూ.2లక్షలు ఉంటుందని వివరించింది. తార్నాకలో ఓ వ్యక్తి డిఫెన్స్ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నట్లు.. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంకు సమాచారం అందింది. దీంతో ఆ ఇంటిపై బుధవారం దాడి చేసింది. ఈ నేపథ్యంలో ఆ ఇంటి యజమాని వద్ద తొలుత పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. అనంతరం ఆ ఇంట్లో సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా మరో 57 బాటిళ్లను గుర్తించింది. వాటిని కూడా స్వాధీనం చేసుకుంది. ట్టుబడిన బాటిళ్లు కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు చెందినవని స్పష్టం చేసింది. ఈ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తి.. మాజీ సైనికుడి కుమారుడు ఆర్. మాధవన్‌గా గుర్తించామని పేర్కొంది. అతడిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్పగించామని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం వివరించింది.

## వృద్ధులు లక్ష్యంగా సైబర్ ముఠాలు

### సోషల్ ఇంజనీరింగ్ నాటకాలకు తెర

### అప్రమత్తంగా ఉండాలన్న సిపి సజ్జన్నార్

హైదరాబాద్,ఆగస్ట26(వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ నగరంలో సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, బహిరంగ ప్రదేశాల్లో సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠాలు ఫోన్లను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు వాడుతున్న వృద్ధులు, అమాయకులను మొదట గుర్తిస్తారని.. స్క్రీన్ లాక్ ఎలా ఓపెన్ చేస్తున్నారో వెనుక నిలబడి నిశితంగా గమనించి అనంతరం చోరీ చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఒకవేళ ఫోన్ లాక్ అయి.. పాస్‌వర్డ్ తెలియకపోతే వీరు అత్యంత చాకచక్యంగా 'సోషల్ ఇంజినీరింగ' నాటకాలకు తెరలేపుతారని సీపీ చెప్పారు. బాధితుడు తన పోయిన ఫోన్‌కు కాల్ చేయగానే నిందితులు లిఫ్ట్ చేసి.. తాము బస్సు కండక్టర్/ డ్రైవర్ అని, ఫోన్ బస్సులో దొరికిందని చెబుతారు. వచ్చే స్టాప్‌లో ఇచ్చేస్తామని నమ్మిస్తారు. ఆ తర్వాత వివరాలు సరిచూడాలనే నెపంతో బాధితుడితోనే స్క్రీన్ లాక్ పాస్‌వర్డ్ చెప్పించుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో రోడ్డుపై ఫోన్ దొరికిందని.. వేరొకరు కూడా ఆ ఫోన్ తమదే అని -లకెయిమ్ చేస్తున్నారని చెబుతారు. ఫోన్ విదే అని రుజువు కావాలంటే స్క్రీన్ పాస్‌వర్డ్ చెప్పాలని నమ్మించి అన్‌లాక్ వివరాలు రాబడతారు. ఒకవేళ ఫోన్ పోయినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. వెంటనే బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యపీఐ సేవలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేయించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారిక పోర్టల్ లిలిలి.ఇ।తిస.ఐనీల.తినిలో మొబైల్ ఎఓఇఎ నంబర్ నమోదు చేసి ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయించాలి. ఒకవేళ ఖాతా నుంచి డబ్బులు కట్ అయినట్లు గుర్తిస్తే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలి. ముఖ్యంగా ఇంట్లోని యువత తమ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లు, వృద్ధులకు ఈ తరహా సరికొత్త నేరాల పట్ల అవగాహన కల్పించి, వారు ప్రయాణాల్లో ఫోన్లు వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలి' అని సీపీ సూచించారు.

# మిలాద్-ఉన్-నబీ సందర్భంగా భారీ రక్తదాన శిబిరం

### 392 యూనిట్ల రక్తదానం.. రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసిన ఎస్పీ డి.జానకి




మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య):

మిలాద్-ఉన్-నబీ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని ఆల్మాస్ ఫంక్షన్ హాల్‌లో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మహబూబ్‌నగర్ టీం సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 392 యూనిట్ల రక్తాన్ని స్వచ్ఛందంగా దాతలు అందజేశారు. పెద్ద సంఖ్యలో యువత, స్వచ్ఛంద సేవకులు రక్తదానానికి ముందుకు రావడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

**రక్తదానం.. గొప్ప సామాజిక సేవ**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ మాట్లాడుతూ.. రక్తదానం అత్యంత విలువైన సామాజిక సేవ అని అన్నారు. మనం స్వచ్ఛందంగా అందించే ఒక్క యూనిట్ రక్తం అత్యవసర పరిస్థితుల్లో ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, ముఖ్యంగా యువతలో రక్తదానంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

మిలాద్-ఉన్-నబీ వంటి పవిత్ర సందర్భాన్ని సేవా కార్యక్రమంతో



అనుసంధానం చేసి భారీ స్థాయిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు.

**రక్తదాతలకు సర్టిఫికెట్ల అందజేత**

గత ఎనిమిది సంవత్సరాలుగా నిరంతరంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ, ఆపదలో ఉన్న వారికి రక్తం అందేలా కృషి చేస్తున్న మహబూబ్‌నగర్ టీం సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులను ఎస్పీ అభినందించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించి, వారి సేవకు గుర్తింపుగా సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సయ్యద్ బశ్వర్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇజాజ్, సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్లా, ముఖ్య సభ్యులు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాతలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**"రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి"**

రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంతో పాటు, ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.

## డాక్టర్ బాలు కు "వాసవి నవరత్న అవార్డు"

కామారెడ్డి, ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య):

రక్తదాన సేవల్లో విశేష కృషి చేస్తున్న కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ బాలుకు "వాసవి నవరత్న అవార్డు"ను ప్రముఖ సామాజిక సేవకులు గంజి రాజమౌళి గుప్త అందజేశారు.డాక్టర్ బాలు 2007 సంవత్సరం నుంచి నిరంతరం రక్తదాన కార్యక్రమాలను నిర్వహిస్తూ, తాను వ్యక్తిగతంగా 84 సార్లు రక్తదానం చేయడంతో పాటు, తలసేమియా బాధిత చిన్నారుల కోసం సుమారు 6,000 యనిట్ల రక్తాన్ని అందజేశారు. అలాగే ఇప్పటివరకు 25 వేల యనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అనేకమందికి సకాలంలో రక్తాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారు.

ఈ విశిష్ట సేవలను గుర్తించిన వాసవి ఆర్ట్ థియేటర్స్ చైర్మన్ డాక్టర్ నీల శ్రీధర్ "వాసవి నవరత్న అవార్డు"ను ప్రకటించారు. ఈ అవార్డును ప్రముఖ సామాజిక సేవకులు గంజి రాజమౌళి గుప్త చేతుల విదుగా డాక్టర్ బాలుకు అందజేశారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ నీల శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, "2007 నుంచి రక్తదాన సేవలను కొనసాగిస్తున్నాను. ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు సకాలంలో రక్తాన్ని అందించగలగడం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తుంది" అని అన్నారు.

రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ అని, ఒక వ్యక్తి చేసే రక్తదానం మరొకరి కుటుంబానికి ప్రాణాధారంగా మారుతుందని డాక్టర్ బాలు పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి, అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని తెలిపారు.తన రక్తదాన సేవలకు సహకరిస్తున్న రక్తదాతలు, శ్రేయోభిలాషులు, వాసవి సంస్థ ప్రతినిధులు, సామాజిక సేవకులు మరియు విడియా ప్రతినిధులకు డాక్టర్ బాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

"రక్తదానం చేద్దాం ? ప్రాణాలను కాపాడుదాం" అనే మానవతా సందేశంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.



## తెలంగాణ-శ్రీలంక మధ్య బంధం బలోపేతం: జూపల్లి

హైదరాబాద్,ఆగస్ట26(వార్త వేదిక సూర్య):

శ్రీలంక-తెలంగాణ మధ్య బౌద్ధ, సాంస్కృతిక, పర్యాటక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నదని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బుధవారం శ్రీలంక కళాకారుల బృందం సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసింది. ఈ సందర్భంగా వారిని మంత్రి సన్మానించారు. బౌద్ధం, సంస్కృతి, కళలు, వారసత్వం వంటి అంశాలు శ్రీలంక-తెలంగాణ మధ్య సుదీర్ఘ అనుబంధానికి ప్రతీకలని జూపల్లి పేరొన్నారు.

## నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

### కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి

### గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలి

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్, ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య):

నిజామాబాద్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని, గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఉత్సవాల్లో భాగంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్‌లో ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్‌లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం:

సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగాణలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీలో వేలాది గా ,ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్. నుడచైర్మన్ కేశ వెను, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్ , జావిద్ అక్రమ్, కూద్దూస్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయిమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## విదేశీయుడి ఆత్మహత్యా యత్నం

### కాపాడిని సైఫాబాద్ పోలీసులు

హైదరాబాద్,ఆగస్ట26(వార్త వేదిక సూర్య):

హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఓ విదేశీయుడిని సైఫాబాద్ పోలీసులు రక్షించారు. సచివాలయం సవిపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అక్కడే విధులు నిర్వహిస్తున్న సైఫాబాద్ పోలీసులు.. గమనించి తాడు సాయంతో విదేశీయుడిని రక్షించారు. ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి టోలిచౌకి పారామౌంట్ కాలనీలో నివాసం ఉంటున్న సుడాన్ దేశానికి చెందిన నాజర్ ఆడమ్ బడా వేగా (25) గుర్తించారు. విచారణ నిమిత్తం లేక్ పోలీసులకు అప్పగించారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై లేక్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

## కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి రాణించాలి : డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట26(వార్త వేదిక సూర్య):

కీలక ఖనిజాల(క్రిటికల్ మైనింగ్) అన్వేషణలో సింగరేణి రాణించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి వేలంలో పాల్గొనాలని సూచించారు. బుధవారం పూలే ప్రజాభవన్‌లో సింగరేణి సంస్థ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

వెనాడియం, టైటానియం బ్లాక్‌ల వేలంలో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ అవకాశాలను అధ్యయనం చేసేందుకు సౌతాఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చీలి వంటి దేశాల కోసం అంతర్జాతీయ కన్సల్‌టెంట్లను నియమించామని చెప్పారు. సమావేశంలో సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్లు



సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమలరావులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు

కుమ్రం భీమ్ ఆసిఫాబాద్,ఆగస్ట26(వార్త వేదిక సూర్య):



జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తీవ్ర వరద పరిస్థితులు నెలకొన్నాయి. వర్షపు నీటితో జిల్లాలోని చెరువులు, కాలువలు పూర్తిస్థాయిలో నిండడమే కాకుండా, వాగులు , వంకలు ప్రమాదకర స్థాయిలో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు జలమయమవ్వడంతో పాటు పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ క్రమంలో చింతల మానేపల్లి మండలంలోని దిందా, కేతుని గ్రామాల మధ్య ఉన్న లో-లెవల్ వంతెన పైనుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రాణాలకు తెగించి దాటవద్దని అధికారులు ఎంత హెచ్చరిస్తున్నప్పటికీ, పరిస్థితుల తీవ్రతను గమనించకుండా రోడ్లు దాటే ప్రయత్నాలు చేయడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 99
గురువారం
27 ఆగస్టు 2026

# ఏడుగురు మత్స్యకారులు క్షేమం

- పశ్చిమ బెంగాల్‌లో ఏడుగురూ సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ
- బోటు ఎలా తప్పిపోయింది? ఏ మార్గంలో వెళ్లింది? అన్ని కోణాల్లో పరిశీలన
- మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న శుభవార్తతో కుటుంబాల్లో ఊరట
- మత్స్యకారుల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత
- మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య)**

కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఆచూకీ లేకుండా పోయిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్‌లో సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ కావడం పట్ల వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న శుభవార్తతో వారి కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారని, వారిని త్వరగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. ఈ నెల 3న ఓడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నుంచి ఏడుగురు మత్స్యకారులు బోటులో సముద్ర వేటకు వెళ్లారని మంత్రి తెలిపారు. నిర్ణీత సమయంలో బోటు తిరిగి రాకపోవడంతో సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా స్పందించి, మత్స్యకారుల ఆచూకీ కోసం ఎలాంటి ఆలస్యం చేయకుండా అన్ని విధాలుగా గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారని చెప్పారు. మత్స్యకారుల భద్రత విషయంలో ముఖ్యమంత్రి చూపిన ప్రత్యేక చొరవ, శ్రద్ధ అభినందనీయమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటూ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని, నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ఆదేశించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాను కూడా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ కేంద్ర అధికారులు, నేవీ, కోస్ట్‌గార్డ్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడినట్లు మంత్రి వెల్లడించారు.మత్స్యకారుల ఆచూకీ కోసం సముద్రం, గగనతలం నుంచి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు, బోటు ఎలా తప్పిపోయింది, ఏ మార్గంలో ప్రయాణించి ఉండవచ్చు, ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఉండే అవకాశం ఉందన్న అంశాలపై అన్ని కోణాల్లో పరిశీలన జరిపామని మంత్రి తెలిపారు. బోటులో సాంకేతిక సమస్య తలెత్తి ఉండే అవకాశం సహా ప్రతి అంశాన్ని నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులతో సమన్వయంతో పరిశీలించామని చెప్పారు. గాలి దిశ, వేగం, సముద్ర ప్రవాహాలు, బోటు డ్రిఫ్ట్ అయ్యే అవకాశం వంటి అంశాలను కూడా శాస్త్రీయంగా విశ్లేషించి, బోటు పశ్చిమ బెంగాల్ తీరం వైపు వెళ్లి ఉండవచ్చన్న అంచనాతో ఆ ప్రాంతంలోని కోస్ట్‌గార్డ్ యనిట్లు, స్థానిక మత్స్యకారులను అప్రమత్తం చేశామని మంత్రి తెలిపారు. ఈ సమన్వయ కృషి ఫలితంగానే శంకర్‌పూర్ ఫిషింగ్ హార్బర్ సవిపంలో బోటును గుర్తించి, అందులోని ఏడుగురు మత్స్యకారులను సురక్షితంగా రక్షించగలిగామని చెప్పారు. బోటు యజమాని సోదరుడు భవానీ ప్రసాద్‌తో మాట్లాడి ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్‌లో క్షేమంగా ఉన్న విషయాన్ని నిర్ధారించుకున్నామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం వారంతా ఆరోగ్యంగా ఉన్నారని, వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడించామని చెప్పారు. మత్స్యకారులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

ఈ గాలింపు చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్, ఇఖ ఖీఉూ, మత్స్యశాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేశాయని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ కమిషనర్, జాయింట్ డైరెక్టర్, అల్లవరం ఈఆూతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది చేసిన కృషిని మంత్రి అభినందించారు. మత్స్యకారుల భద్రత విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన ప్రత్యేక శ్రద్ధకు ధన్యవాదాలు. మత్స్యకారుల ఆచూకీ కోసం మొదటి నుంచి చివరి వరకు ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించింది. ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారనే శుభవార్త రావడం ఎంతో సంతోషంగా ఉంది అని మంత్రి అన్నారు.

మత్స్యకారుల భద్రత, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. మత్స్యకారులకు, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## కుక్కల బాధకు..రంగునీళ్ల సీసాలు

### వేములవాడలో ప్రజల వినూత్న ప్రయోగం

**వేములవాడ,ఆగస్టు26 (వార్త వేదిక సూర్య):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గాంధీ నగర్ వీధిలో ఏ ఇంటి ముందు చూసిన రంగు నీళ్ల డబ్బాలే దర్శనమిస్తున్నాయి. ఇదేమిటి అబ్బా అని అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే వీధి కుక్కల బాధ నుండి తప్పించుకునేందుకు రంగు నీళ్ల డబ్బాతో వినూత్న ప్రయత్నానికి దిగినట్లుగా తెలిసింది. అయితే వీధి కుక్కలు కాలనీలో విచ్చలవిడిగా తిరుగుతూ ఇంటి ముందున్న చిన్నారులను వృద్ధులను గాయపరచడమే కాకుండా ఇంట్లోకి చొచ్చుకు వస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి ముందు ఈ రంగు నీళ్ల డబ్బా పెట్టడంతో ఇంటి వైపు కుక్కలు రావడం లేదని ప్రస్తుతం ప్రశాంతంగా ఉంటున్నామని కాలనీవాసులు వెల్లడించారు. శునకాల బాధకు రంగు నీళ్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడగా ప్రతి ఇంటి ముందు రంగు నీళ్ల డబ్బా దర్శనం ఇస్తోంది.

## వ్యక్తి ఆత్మహత్యా యత్నం..

### సకాలంలో కాపాడిని పోలీసులు

**నిజామాబాద్,ఆగస్టు26(వార్త వేదిక సూర్య):**

జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమందించడంతో వారు వచ్చి కాపాడారు. ఈ ఘటన ధర్పల్లి మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ధర్పల్లి మండల కేంద్రంలోని కాలనీకి చెందిన మందుల గణెళిష్ కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెంది, చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. ఈ విషయం 100 డయల్‌కు సమాచారం అందడంతో వెంటనే పోలీసు సిబ్బంది స్పందించారు. సమాచారం తెలుసుకున్న దర్పల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ నరేందర్ వెంటనే చెరువు వద్దకు చేరుకుని, ప్రాణాపాయ స్థితిలో చెరువులో ఉన్న గణెళిష్‌ను గుర్తించి, చెరువులోకి దిగి అతడిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చి ప్రాణాలు కాపాడారు. కానిస్టేబుల్ నరేందర్ సమయస్ఫూర్తితో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడినందుకు పోలీసు అధికారులు ఆయనను అభినందించారు.

## డిజిటల్ అరెస్ట్‌కు గురైన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి

### ఆధార్ వివరాలతో రూ.2.50 కోట్ల మోసం

### సకాలంలో స్పందించిన సైబర్ క్రైమ్ పోలీసులు

**హైదరాబాద్,ఆగస్టు26(వార్త వేదిక సూర్య):**

'డిజిటల్ అరెస్ట' పేరుతో 85 ఏళ్ల రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు మోసం చేసిన ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎనఐఎ అధికారినంటూ గుర్తుతెలియని వ్యక్తి బాధితుడికి ఫోన్ చేశాడు. ఆయన ఆధార్ వివరాలతో రూ.2.50 కోట్ల మోసం జరిగిందని రిటైర్డ్ ఉద్యోగిని నిందితుడు భయపెట్టాడు. అనంతరం ఈ కేసు నుంచి బయట పడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెరిఫికేషన్ పేరుతో నమ్మించి.. తన బ్యాంక్ ఖాతాలో రూ.85.20 లక్షలు జమ చేయాలని బాధితుడికి సైబర్ కేటుగాడు సూచించాడు. నిందితుడి మాటలు నమ్మిన బాధితుడు ఆ మొత్తాన్ని అతను సూచించిన ఖాతాలో జమ చేశాడు. మరో రూ.42 లక్షలు చెల్లించాలని నిందితుడు డిమాండ్ చేయడంతో బాధితుడికి అనుమానం వచ్చింది. దీంతో సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన రిటైర్డ్ ఉద్యోగి.. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తెలంగాణ సైబర్ పోలీసులు.. కోయంబత్తూరులోని ఐడిఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచ్‌లో నిందితుడి ఖాతాను గుర్తించి, అందులో ఉన్న రూ.85.20 లక్షలను ఫ్రీజ్ చేశారు. నిందితులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ సిఎస్‌బి డైరెక్టర్ శిఖా గోయల్ సూచించారు.

## ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణమే సీఎం లక్ష్యం

### అసెంబ్లీ భవన రూపకల్పనపై నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్‌తో కీలక చర్చలు

### -రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాందెండ్ల మనోహర్



**అమరావతి, ఆగస్టు 26 (వార్త వేదిక సూర్య):**

ప్రపంచంలోనే అద్భుతమైన రాజధానిగా అమరావతిని నిర్మించాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర మంత్రి శ్రీ మనోహర్ తెలిపారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా రాజధానిలోని శాసనసభ భవనాన్ని అత్యున్నత ప్రమాణాలతో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో

ఉంచుకుని నిర్మించేందుకు రూపకల్పనపై కీలక చర్చలు జరిపినట్లు వెల్లడించారు.అంతర్జాతీయ ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్ట్‌నర్స్ ప్రతినిధుల బృందంతో రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగిన తదుపరి మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ అమరావతిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న శాసనసభ భవనానికి సంబంధించి అంతర్జాతీయ స్థాయి ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో పలు అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు.శాసనసభ భవనం పైన ప్రత్యేక టవర్‌ను ఏర్పాటు చేసి, అక్కడి నుంచి అమరావతి రాజధాని మొత్తాన్ని వీక్షించేలా నిర్మాణ రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో నియోజకవర్గాల డీలిమిటేషన్ వల్ల ఏర్పడే మార్పులను దృష్టిలో ఉంచుకుని, దీర్ఘకాలిక అవసరాలకు అనుగుణంగా భవన డిజైన్లను రూపొందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 265 శాసనసభ స్థానాలు, 110 శాసనమండలి స్థానాలకు అనుగుణంగా శాసనసభ భవనాన్ని డిజైన్ చేస్తున్నట్లు మంత్రి వివరించారు.ప్రజలు శాసనసభను సందర్శించినప్పుడు రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థ, శాసన ప్రక్రియపై అవగాహన కలిగేలా, వారికి మంచి అనుభూతిని అందించే విధంగా ప్రత్యేకంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.గవర్నర్ ప్రసంగించే సందర్భాల్లో శాసనసభ, శాసనమండలి ఉభయ సభల సభ్యులందరూ ఒకే చోట కూర్చునేలా సెంట్రల్ హాల్ ఏర్పాటు చేసే విధంగా డిజైన్ రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.శాసనసభ ప్రాంగణం పూర్తిగా ఆధునిక సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉండాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు. అండర్‌గ్రౌండ్ పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి, పైభాగంలో పచ్చదనంతో కూడిన గార్డెన్ తరహా ప్రాంగణంగా అభివృద్ధి చేయాలన్నది సీఎం ఆలోచనగా మంత్రి వెల్లడించారు.అలాగే మంత్రులు, విప్‌లు, కమిటీ చైర్మన్లు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు అవసరమైన మెరుగైన సదుపాయాలు కల్పించేలా శాసనసభ భవన రూపకల్పన చేస్తున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు.అత్యాధునిక సాంకేతికత, సమర్థవంతమైన కార్యనిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన మౌలిక సదుపాయాలు, పచ్చదనం ఈ అంశాల సమన్వయంతో అమరావతి శాసనసభ భవనాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.


## కోడెల మృతి కారకులపై చర్యలు తప్పవు

### గోశాలను సందర్శించి పరిస్థితిని సవిక్షించిన ఆది



**వేములవాడ,ఆగస్టు26 (వార్త వేదిక సూర్య):**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ తిప్పాపూర్ గోశాలలో ఐదు కోడెలు మృతి చెందాయి. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. గోశాల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గోశాలలో కోడెల సంరక్షణ, నిర్వహణపై అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో తిప్పాపూర్ గోశాలను బుధవారం ఆది శ్రీనివాస్ సందర్శించారు. గోశాలలో పరిస్థితులను పరిశీలించి, కోడెలకు అందుతున్న సంరక్షణ, ఆహారం, వైద్య సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా గోశాల నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో 40 ఎకరాల్లో ఆధునిక గోశాల నిర్మించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాల సామర్థ్యాన్ని పెంచుతున్నామని తెలిపారు. అవసరమైన మేరకు కోడెలను ఇతర ప్రాంతాలకు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. భక్తులు సమర్పించే నిజ కోడెలను గోశాలకు తీసుకువచ్చిన వెంటనే ప్రత్యేకంగా క్వారంటైన్‌లో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా వచ్చే కోడెల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన తర్వాతే వాటిని ఇతర కోడెలతో కలపాలని సూచించారు. దీనివల్ల వ్యాధుల వ్యాప్తిని అరికట్టే అవకాశం ఉంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. అలాగే, పాలు మానేసిన కోడెలను మాత్రమే భక్తులు స్వామివారికి సమర్పించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. గోశాలలో కోడెలకు మెరుగైన సంరక్షణ అందించడంతో పాటు భక్తుల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. దు కోడెల మృతికి గల కారణాలపై పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.



# మహబూబ్‌నగర్

## అమెరికా ఘోర రోడ్డు ప్రమాదం

### చెట్టును ఢీకొన్న కారు....ముగ్గురు దుర్మరణం

### నిజామాబాద్‌కు చెందిన నవీన్ ఉన్నట్లు సమాచారం

**నిజామాబాద్,ఆగస్టు26(వార్త వేదిక సూర్య):**

అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు యువకుడు మృతిచెందాడు. మృతుడిని నిజామాబాద్‌లోని గోపన్‌పల్లికి చెందిన రాహుల్‌గా గుర్తించారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు కుటుంబసభ్యులకు ఈ సమాచారం అందింది. ఉన్నత చదువుల కోసం మడు నెలల క్రితం అమెరికా వెళ్లిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రులు హరిబాబు, నాగమణి కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన యువకులు మృతిచెందారని తెలుస్తోంది.. ఫ్లోరిడాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. మృతుల్లో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌కు చెందిన రాహుల్ ఉన్నారు. రాహుల్ సుమారు మడు నెలల క్రితమే అమెరికాకు వెళ్లాడు. ఉన్నత చదువులు లేదా ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన కొద్దికాలానికే రోడ్డు ప్రమాదంలో అతను ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగళవారం రాత్రి మొత్తం ముగ్గురు స్నేహితులు కలిసి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కారు చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు రాహుల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాహుల్ మృతితో నవీపేట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. మడు నెలల క్రితమే అమెరికా వెళ్లిన యువకుడు ఇలా అనూహ్యంగా మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరవుతున్నారు. రాహుల్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ఏలూరు కుర్రోడు..ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల్లోకి

### 9 రాష్ట్రాలు... 4500 కిలోమీటర్లు...10 రోజులు...

### ఐబీఆర్ అచీవర్స్ అవార్డు సాధించిన ఏలూరుకు చెందిన కడలి లక్ష్మీనారాయణ

**ఏలూరు, ఆగష్టు,26 (వార్త వేదిక సూర్య) :**

బైకింగ్ పిద ఉన్న అభిరుచి కలిగిన యువకుడు అదే అభిరుచితో కేవలం 10 రోజులలో 9 రాష్ట్రాలను 4500 కిలోమీటర్లు బైక్ పై చుట్టి ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి ఐబీఆర్ అచీవర్స్ అవార్డును సాధించాడు. ఏలూరుకు చెందిన కడలి లక్ష్మీనారాయణ హైదరాబాద్ లోని బైకింగ్ కమ?యనిటీ లో సభ్యుడు. బైక్ రైడింగ్ పిద ఉన్న అభిరుచితో బైకింగ్ కమ?యనిటీ తరపున భరద్వాజ్, వినోద్ లతో కలిసి 2025, డిసెంబర్, 6వ తేదీ నుండి 16వ తేదీ వరకు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, గోవా రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాలను కలుపుతూ దక్షిణ భారత తీర ప్రాంతాన్ని చుట్టి వచ్చారు. సుదీర్ఘ ప్రయాణం, వాతావరణ పరిస్థితులలో మార్పులు, రోడ్డు పరిస్థితులు వంటి ఎన్నో సవాళ్లు ఎదురైనా అనుకున్న లక్ష్యాన్ని అనుకున్న సమయానికి పూర్తిచేశారు. ఈ యాత్రను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ - 2026 లో ఐబీఆర్ అచీవర్స్ గా గుర్తించింది. ఈ సందర్భంగా ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ ప్రతినిధులు కడలి లక్ష్మీనారాయణ, భరద్వాజ్, వినోద్ లకు సర్టిఫికెట్, మెడల్ ను ఇటీవల అందజేశారు. ఈ విజయంపై కడలి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బైక్ ప్రయాణం తమకు ఎన్నో మరచిపోలేని అనుభూతులు, అనుభవాలను అందించిందని, తమ కల నెరవేరిన క్షణం మరచిపోలేమన్నారు. తన ఈ విజయాన్ని తాను పుట్టిన ప్రాంతమైన ఏలూరుకు అంకితం చేస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సాహసయాత్రలు చేపడతామని చెప్పారు. ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి అవార్డును కడలి లక్ష్మీనారాయణ, భరద్వాజ్, వినోద్ లను బంధువులు, మిత్రులు అభినందించారు.

## పార్టీ జెండాలు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ

**కొత్తగూడెం,ఆగస్టు26(వార్త వేదిక సూర్య):**

బీఆరఎస్ పార్టీకి గ్రామాల్లో కార్యకర్తలే పునాదిరాళ్లు వంటి వారిని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు, రావికంపాడు గ్రామాల్లో గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పార్టీ దిమ్మలను ప్రారంభించి పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అలివిగానీ హామిలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతులకు కనీసం ఎరువులు ఇవ్వలేని ప్రభుత్వం భేషరతుగా రైతాంగానికి క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం అయ్యన్నపాలెం గ్రామంలో అకస్మాత్తుగా మృతి చెందిన ఆటో డ్రైవర్ నాగులు విరా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆరఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, శ్రేణులు, గ్రామ, మండల కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## సింగరేణికి మనమంతా రుణపడి ఉన్నాం

### సన్మాన సభలో సివిల్ ఏజీఎం సీహెచ్ రామకృష్ణ

**కొత్తగూడెం,ఆగస్టు26(వార్త వేదిక సూర్య):**

సింగరేణికి మనమంతా కష్టపడి పనిచేస్తే సంస్థ అభివృద్ధి చెందుతుంది. సంస్థ బాగుంటే మనమ బాగుంటాం అని సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ ఏజీఎం సీహెచ్ రామకృష్ణ అన్నారు. ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న సందర్భంగా బుధవారం రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్‌లో ఏరియాలో పని చేస్తున్న సుమారు 400 మంది కాంట్రాక్ట్ కార్మికులతో రామకృష్ణ దంపతులు, భోజనాలు ఏర్పాటు చేసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు రామకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ మనకు కేవలం ఉద్యోగం మాత్రమే ఇవ్వలేదు. మన కుటుంబాలకు జీవనాధారాన్ని కల్పించింది. అందుకే సంస్థ పట్ల ప్రతి ఒక్కరికీ బాధ్యత, గౌరవం ఉండాలి. విధుల్లో క్రమశిక్షణ, అంకితభావం చాలా ముఖ్యం. మన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ సూపర్‌వైజర్లు గూడెల్లి యాకయ్య, వాల్వ్ ఆపరేటర్లు, పంప్ డ్రైవర్లు, సివిల్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## మొరాయించిన యంత్రం

### బియ్యం పంపిణీలో ఇబ్బంది

**కొత్తగూడెం,ఆగస్టు26(వార్త వేదిక సూర్య):**

సర్వర్ మొరాయించడంతో రేషన్ బియ్యం పంపిణీ నిలిచిపోయి లబ్దిదారులు ఇబ్బందులు పడ్డారు. బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామ పంచాయతీలోని రేషన్ దుకాణం వద్ద లబ్దిదారులు రేషన్ బియ్యం కోసం వెళితే వేలిముద్రలు తీసుకునే యంత్రం మొరాయించింది. దీంతో గంటల కొద్దీ లబ్దిదారులు రేషన్ బియ్యం కోసం వచ్చి పడిగాపులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గుండి బాబూరావు, మహంకాళి రామారావు దుకాణం వద్దకు వెళ్లి లబ్దిదారుల ఇబ్బందులను గమనించి డిప్యూటీ తాసీల్దార్‌కు సమాచారం ఇచ్చి ఆయనను అక్కడకు పిలిపించి పరిస్థితిని వివరించారు. ప్రభుత్వం మడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇస్తుండగా సర్వర్ పనిచేయకపోవడం, ఈ నెల 30వ తేదీ వరకే గడువు ఉండడంతో రేషన్ అందని లబ్దిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి అర్హుడికి బియ్యం అందేవరకు రేషన్ పంపిణీని ఆపవద్దని సర్పంచ్, ఉపసర్పంచ్ అధికారులను కోరారు.

# మూగబోయిన 'లెక్కల' మాస్టారి గొంతు.. సంతోష్ సార్‌కు అశ్రు నివాళి

- ప్రాణాలు నిలపాలని పరితపించిన శిష్యులు.. మిగిలిన నిరాశలి
- వైద్య ఖర్చుల కోసం ఊరంతా ఏకమై చందాల సేకరణ
- బైక్ ర్యాలీ, శోక గీతాలతో మాస్టారికి ఘన స్వాగతంలి
- సంతోష్ సార్ మృతితో చాడ గ్రామంలో మిన్నంటిన విషాదం





**మోటకొండూరు, ఆగస్టు 26 వార్త /వేధిక సూర్య :** ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఆదర్శ గురువు ఇక లేరు. తరగతి గదిలో అంకెలతో ఆడుకుంటూ విద్యార్థులకు లెక్కల భయం పోగొట్టిన ఆ మాస్టారు.. అనారోగ్యంతో పోరాడుతూ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన, మానస విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన ప్రముఖ మ్యాథ్స్ ఉపాధ్యాయుడు నీరానెముల సంతోష్ సార్ మరణవార్త విని గ్రామం కన్నీరుమున్నీరవుతోంది.

**చందాలేసి.. ప్రాణాలు నిలపాలని తపించి**

సంతోష్ సార్‌పై ఉన్న ప్రేమను, భక్తిని విద్యార్థులు ఆయన బతికి ఉన్నప్పుడే చాటుకున్నారు. సార్‌కు తీవ్ర అనారోగ్యం చేసిందని తెలియగానే.. ఆయన ప్రాణాలు నిలబెట్టుకోవడం కోసం మానస విద్యా మందిర్ విద్యార్థులు, గ్రామ యువత, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఏకమయ్యారు. తలా ఒక చేయి వేసి, చందాలు సేకరించి ఆసుపత్రి ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించారు. 'మా సంతోష్ సార్ మాకు కావాలి.. ఎలాగైనా బతికించుకుంటాం' అని పరితపించారు. కానీ, వారి ప్రార్థనలు ఫలించలేదు. విధి కాటేయడంతో ఆయన తుదిశ్వాస విడిచారు.

**శోకసంద్రంలో శిష్యరికం.. కన్నీటి వీడ్కోలు.**

తమ ప్రాణప్రదమైన ఉపాధ్యాయుడి భౌతికకాయాన్ని ఆసుపత్రి నుంచి స్వగ్రామమైన చాడకు తీసుకొచ్చే క్రమంలో గుండెలు పిండేసే దృశ్యాలు కనిపించాయి. శిష్యులు, గ్రామ యువకులు, మిత్రులంతా కలిసి బైక్ ర్యాలీగా ఎదురెళ్లి తమ గురువుకు కన్నీటితో ఘన స్వాగతం పలికారు. డీజేలో శోక గీతాలు మార్మోగుతుండగా.. అశ్రునయనాల మధ్య ఆయన భౌతికదేహాన్ని గ్రామంలోకి తీసుకొచ్చారు. 'మమ్మల్ని వదిలి వెళ్ళిపోయావా సార్' అంటూ విద్యార్థులు బోరున విలపించడం అక్కడున్న వారిని కలచివేసింది. అనంతరం గ్రామస్తులు, విద్యార్థులు, బంధుమిత్రుల సమక్షంలో సంతోష్ సార్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ముగిశాయి. ఒక మంచి గురువును, మంచి మనిషిని కోల్పోయామని చాడ గ్రామస్తులు, విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు.



యాదాద్రి భువనగిరి

# గంగపుత్రుల దేవాలయం అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారం



**భువనగిరి టౌన్ ఆగస్టు 26,వార్త వేదిక సూర్య :** భువనగిరి పురపాలక లో గంగపుత్రుల ఆరాధ్య దైవమైన మారమ్మ దేవాలయం అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరు కావడంతో దేవాలయ పరిధిలో సీసీ నిర్మాణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా దేవాలయం చుట్టూ సీసీ నిర్మాణం చేపట్టేందుకు హెచ్‌ఎండీఏ నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీమతి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ వెంకటేష్, 12వ వార్డు కౌన్సిలర్ తోటకూర విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్ దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో రోజులుగా గంగపుత్రులు కోరుకుంటున్న మారమ్మ దేవాలయం పరిధిలో సీసీ నిర్మాణం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో సాకారమైందన్నారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి గంగపుత్రుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాండు యాదవ్, వాణి, గణేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు యాంకర్ల వెంకటేష్, బోనబోయిన సింహా, వెంకర్ల లక్ష్మయ్య, బోనబోయిన సత్యనారాయణ, హుస్నా బాలరాజ్, కాంగ్రెస్ నాయకులు బెండ లాల్‌రాజ్, చల్లగురుగుల రఘుబాబు, వేణురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సందేశంతో భువనగిరిలో ఘనంగా ఈద్ మిలాద్-ఉన్-నబీ ర్యాలీ





**భువనగిరి టౌన్ ఆగస్ట్ 26, వార్త వేదిక సూర్య**

భువనగిరి పట్టణంలో జలీల్‌పుర్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం ఈద్ మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి గీతాలు, శాంతి సందేశాలతో భారీ ర్యాలీ చేపట్టారు. జలీల్‌పుర్ మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ సమద్ చౌరస్తా, కుమ్మరివాడ, నల్గొండ రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని తిరిగి జలీల్‌పుర్ వరకు కొనసాగింది. ర్యాలీలో చిన్నారులతో పాటు యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'నారే తక్బీర్' నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సభ లో ప్రముఖ న్యాయవాది అబ్దుల్ రహీం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మసీదు కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవాళికి శాంతి, సోదరభావం, మానవతా విలువలను బోధించారని తెలిపారు. ఇస్లాం శాంతి సందేశాన్ని అందించే మార్గమని పేర్కొన్నారు. మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ శాంతి, సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలని, మహమ్మద్ ప్రవక్త చూపిన సన్మార్గంలో నడవాలని వారు పిలుపునిచ్చారు.

యువత ప్రవక్త అడుగుజాడల్లో నడుస్తూ సమాజ అభివృద్ధికి, ప్రపంచ శాంతికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రస్తుత కాలంలో మానవతా విలువలు కనుమరుగవుతున్నాయని, వాటిని పరిరక్షించి సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. బందోబస్తు నిర్వహణలో సహకరించిన టౌన్ సీఐ రమేష్‌తో పాటు ఇతర పోలీసు అధికారులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుర్హాన్, బట్టు రామచంద్రయ్య, గౌరవాధ్యక్షుడు ముష్టక్ చౌదరి, ఉపాధ్యక్షుడు ముస్తఫా ఖాద్రి, షకీల్, కార్యదర్శి కాజం అహ్మద్, జాయింట్ సెక్రటరీ ఇక్బాల్ అహ్మద్, గఫర్ చౌదరి, సాదిక్ అలీ, సలావుద్దీన్, అమీరుద్దీన్, కోశాధికారి రహీముద్దీన్, ఉస్మాన్, షానూర్ బాబా, ఇంతియాజ్, సుజావుద్దీన్, ఫహీం, గౌస్, టూఫీక్, ఖాదర్, సైఫుల్లా, అఫ్రోజ్, ఇల్యాస్, సమీర్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కసర బోయిన లింగయ్య యాదవ్



**వలిగొండ, ఆగస్టు 26(వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం రవ్వ సత్యం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రోజున మరణించినారు. అరూరు యాదవ సంఘం అధ్యక్షులు మరియు శ్రీ మచ్చగిరి లక్ష్మీనరసింహస్వామి మాజీ డైరెక్టర్ కసరబోయిన లింగయ్య యాదవ్ విషయం తెలుసుకొని వారి యొక్క పార్టీ దేవానికి పూల మాలలు వేసి వారి యొక్క కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10,000/- పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెమ్మయ్య, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, శ్రీ మచ్చ గిరి లక్ష్మీనరసి స్వామి మాజీ డైరెక్టర్ తుమ్మల సంతోష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ కాలేరి రామచందర్, రెబ్బాస్ నరేష్, తదితులు పాల్గొన్నారు.

# సాయినగర్‌లో ఇంటింటికి మొక్కల పంపిణీ



**మోత్కూరు, ఆగస్టు 26 ( వార్త వేదిక సూర్య) :** వన మహోత్సవంలో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ 12వ వార్డు సాయినగర్‌లో బుధవారం ఇంటింటికి మొక్కలను అవార్డు కౌన్సిలర్ మెంట రమణ నగేష్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షాకిరుద్దీన్, అన్నెపు యాకు, కాలనీవాసులు వీరమల్లు శ్రీను, మత్స్యగిరి, అన్నెపు రాములు, మరాఠి ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా జయంతి సందర్భంగా మానవత్వంతో సేవా

- సేవే స్ఫూర్తి.. మానవత్వమే మన బలం



**భువనగిరి టౌన్, ఆగస్ట్ 26, వార్త వేదిక సూర్య :** మదర్ థెరీసా జయంతిని పురస్కరించుకొని ఆమె చూపిన ప్రేమ, కరుణ, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మానసిక వికలాం గుల ఆశ్రమంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు, వారికి నిరంతరం సేవలందిస్తున్న సిబ్బందికి బ్రెడ్, అరటిపండ్లను అందజేశారు. అనంతరం వారితో కొంతసేపు ఆత్మీయంగా గడిపి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మదర్ థెరీసా సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ ఆదర్శమని అన్నారు. సమాజం లో అవసరంలో ఉన్నవారికి ప్రేమ, ఆప్యాయతతో అండగా నిల వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సేవ చేయడానికి పెద్ద అవకాశాల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని, చిన్న సహాయం కూడా ఒకరి ముఖంలో చిరునవ్వును తీసుకు రాగలదని తెలిపారు. మదర్ థెరీసా చూపిన మార్గంలో మానవత్వాన్ని చాటుతూ, సమాజంలోని బలహీన వర్గాలకు తమ వంతు సహాయాన్ని అందించాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను మరింత పెంపొంది స్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మజర్, 31వ వార్డు సభ్యులు భానోత్ సంతోష్, అఖీబ్, భానోత్ జ్యోతి, భానోత్ అనుషా, భానోత్ సంజీవ్, భానోత్ భార్గో తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల కోసం సమరశీల పోరాటాలు

- నెల్లికంటి సత్యం
- భునగిరిలో కదం తొక్కిన కార్మికులు..
- 3వ మహాసభ సందర్భంగా భువనగిరిలో భారీ ర్యాలీ







**భువనగిరి టౌన్ ఆగస్ట్ 26, వార్త వేదిక సూర్య :** కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. శుక్రవారం భువనగిరి సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఏఐటీయూసీ యాదాద్రి జిల్లా 3 వ మహాసభ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశంలో ఏర్పడిన మొట్టమొదటి సంఘం ఏఐటియుసి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల్ని తిప్పికొట్టేందుకు కార్మిక లోకం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. పెట్రోల్ ,వంట గ్యాస్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై మోయలేని భారం వేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ఆర్థిక విధానాల వల్ల ధనవంతులు మరింత ధనవంతులుగా పేదవారు మరింత పేదవారిగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక లోకం కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని అన్నారు.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూభారతదేశంలో 1920 అక్టోబర్ 31 ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు .స్వాతంత్రానికి పూర్వమే కార్మిక చట్టం, ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక వివాధాల చట్టం ,కనీస వేతన చట్టం, సాధించుకోవడం జరిగింది . బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయుటకు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో కార్మిక వర్గాన్ని సంఘటితము చేసి సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా స్వతంత్ర సాధనే ధ్యేయంగా విరోచిత పోరాటాలు చేసిన గొప్ప కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. సామ్రాజ్యం వాద పెట్టుబడిదారుల చేతుల్లో నలిగిపోయిన కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిన అనేక ఉద్యమాల ద్వారా కార్మిక చట్టాలను హక్కులను సాధించిన ఏకైక సంఘం ఘ×ుఖజ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల్ని బానిసలుగా మారుస్తుందని ఆరోపించారు. పని గంటల పెంచి కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడే విధంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు మారుస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాల అవుతున్న నేటికీ రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల ,జీవితాలు మారలేదు కనీస వేతనం లేక ౹ాఖీ,జుూ×,అమలు నోచుకోక శ్రమదోపిడికి గురవుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలో ప్రభుత్వం విఫలమైందనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఉపాధి హామీ పథకం నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసిందని ఆరోపించారు. ఈ మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, బండారపు వెంకటేశ్ సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్ల కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, చెక్క వెంకటేశ్,జిల్లా నాయకులు జి వెంకటేష్, పిల్లి శంకర్, బి మల్లేష్, ఇంజా హేమలత,ఎస్ సబిత,సామల శోబన్ బాబు , సామల భాస్కర్ ముంతాజ్ బేగం, చిలివేరు అంజయ్య, పల్లె శ్రీనివాస్ పుట్ట రమేష్, బి నరసింహ,మల్లేష్, లక్ష్మి, నిర్మల, జగన్, కృష్ణ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 99 || గురువారం || ఆగస్టు, 27, 2026



# యాదాద్రి భువనగిరి

## మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగుల పంపిణీ



**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 26 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుకు సాగాలని, మహిళా చైతన్యం వర్ధిల్లాలని 'ఉదయ్ హెల్పింగ్ హ్యాండ్స్' వ్యవస్థాపకులు ఎరుకల ఉదయ్ భాస్కర్ ఆకాంక్షించారు. మహిళా సమానత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఉదయ్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో కూరెళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ కళ్యాణ మంటపంలో మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులు, భోజన పాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఎరుకల ఉదయ్ భాస్కర్ తన తల్లిదండ్రులు ఎరుకుల కృష్ణమూర్తి – పద్మల జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సమావేశంలో గ్రామానికి చెందిన మహిళా రైతు కూలీలకు ఉదయ్ భాస్కర్ చేతుల మీదుగా లంచ్ బ్యాగులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమైనదని, వారి శ్రమను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం గ్రామంలోని అఖిలపక్ష నాయకులు, మహిళా సంఘాల సభ్యులు ఉదయ్ హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వహకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 31న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలి



**మోత్కూరు, ఆగస్టు 26 ( వార్త వేదిక సూర్య):** జిల్లాలో సాగునీటి ప్రాజెక్ట్ లను పూర్తి చేయడంలో రాష్ట ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29,30, 31తేదీలలో భువనగిరి నుండి ఇందిరాపార్క్ వరకు పాదయాత్ర,, 31న ఇందిరా పార్కులో జరిగే మహాధర్నాలో రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. బుధవారం మోత్కూరు మండలం పాలడుగు రాగిభావి గ్రామాలలో 31 జరిగే ధర్నాకు సంబందించిన వాల్ పోస్టర్లను రైతు,కూలీలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు ప్రాంతంగా ఉన్న ఆత్మకూరు (ఎం), మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సాగునీరు అందించే బునాదిగాని కాల్వ ప్రారంభించి 3దశాబ్దాలు గడుస్తున్నా పాలకులు మారుతున్నారే తప్ప, కాల్వ పూర్తిచేసి సాగునీరు అందించడంలో పాలకులు విఫలమైయ్యారని ఆరోపించారు.ఈ కాల్వ పనులు పూర్తి చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని,తమ పోరాట ఫలితంగా ఈ బునాది కాల్వ కు 266 కోట్లు నిధులు విడుదల చేస్తునట్లు ప్రకటించారని కానీ, అవి కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయని, పేర్కొన్నారు.నిధులను విడుదల చేసి కాల్వ పనులను పూర్తిచేసి సాగునీరు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,పానుగుల రమేష్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య,ఎన్నం వెంకట్ రెడ్డి, దడిపల్లి సైదులు,వడ్డేపల్లి లక్ష్మణ్, రైతులు మర్రిపల్లి యాదయ్య, బోడిగే యాదయ్య, మిడిదొడ్డి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ విమోచన చరిత్రను ప్రతి ఇంటికీ చేరుస్తాం

**- మాజీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్**

**డా. బూర నర్సయ్య గౌడ్**

**హైదరాబాద్ ఆగస్ట్ 26 వార్తా వేదిక సూర్య :** తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు, అణచివేతకు గురైందని, దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల రక్తచరిత్ర నుంచి తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17నే విమోచనం లభించిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ డా. బూర నర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం పాలన కింద ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో సెప్టెంబర్ 17ను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తుంటే, పోరాటానికి కేంద్రబిందువైన తెలంగాణలో మాత్రం అమరవీరులకు అధికారిక గుర్తింపు ఇవ్వకపోవడం చారిత్రక అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో 1969 తొలిదశ ఉద్యమంలో 369 మంది, మలిదశలో దాదాపు 1,200 మంది బలిదానాలు చేశారని, రాష్ట్రం ఏర్పడి 13 ఏళ్లు గడుస్తున్నా అమరవీరుల స్థూపానికి తాళాలు వేసి ఉండటం, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.సుందర్‌లాల్ కమిటీ నివేదిక ప్రకారం విమోచన పోరాటంలో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, నిజాం పాలన ముగిసినా గడీల రాజకీయ సంస్కృతి కొనసాగుతోందని బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. తెలంగాణ విమోచన పోరాటం ఏ ఒక్క మతానికో సంబంధించింది కాదని, నిజాం అకృత్యాలకు వ్యతిరేకంగా కలం పట్టిన ముస్లిం జర్నలిస్ట్ షోయబుల్లా ఖాన్‌ను రజాకార్లు పొట్టనబెట్టుకున్న ఉదంతమే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు, అప్పీజ్మెంట్ రాజకీయాల కోసం ఎంఐఎంకు తలొగ్గి చారిత్రక వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని, మరోవైపు కమ్యూనిస్టు పార్టీలు కూడా తమ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా విమోచన ఉత్సవాలు నిర్వహిస్తోందని, అదే స్ఫూర్తితో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సూచనల మేరకు విమోచన చరిత్రను ప్రతి గడపకూ చేర్చేందుకు 'తెలంగాణ విమోచన ఉత్సవ కమిటీ' ఆధ్వర్యంలో సమగ్ర కార్యాచరణను రూపొందించినట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా తెలంగాణ విమోచన సాధన కోసం బీజేపీ తరఫున 7 ప్రధాన డిమాండ్లను ఆయన రాష్ట్ర ప్రభుత్వం ముందుంచారు:సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి.విమోచన ప్రదాత సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారీ స్మారక చిహ్నం 'స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ -- తెలంగాణ'ను హైదరాబాద్‌లో నెలకొల్పాలి.అంతర్జాతీయ ప్రమాణాలతో 'తెలంగాణ విమోచన మ్యూజియం' ఏర్పాటు చేయాలి.ప్రతి జిల్లా కేంద్రంలో 'తెలంగాణ విమోచన స్మృతి కేంద్రం' నిర్మించాలి.తెలంగాణ విమోచన చరిత్రను అధికారిక పాఠ్యపుస్తకాలలో చేర్చాలి.అమరవీరులు, ఉద్యమకారుల సమగ్ర జాబితాను రూపొందించి వారికి, వారి కుటుంబాలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలి.

వీరభైరాన్‌పల్లి, పరకాల (డెక్కన్ జలియన్‌వాలాబాగ్), కడవెండి, జోడేఘాట్, నిర్మల్, నల్గొండ వంటి చారిత్రక ప్రాంతాలను కలుపుతూ 'తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్'ను అభివృద్ధి చేయాలి.అదేవిధంగా, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం బీజేపీ 5 కీలక ప్రతిజ్ఞలను ప్రకటించిందని తెలిపారు:రజాకార్ రాజకీయ వారసత్వ కలయిక అయిన ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ కూటమికి చరమగీతం పాడటం.శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రమంతటా పన్నులు, చట్టాల అమలులో సమానత్వం ఉండేలా "ఒకే రాష్ట్రం -- ఒకే రూల్" విధానాన్ని తీసుకురావడం.



తరతరాలుగా కొనసాగుతున్న గడీల, కుటుంబ రాజకీయాలకు ముగింపు పలికి నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడం.వేల కోట్ల అవినీతి, అరాచకం, అణచివేత పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడం.ఆత్మగౌరవంతో కూడిన సంపూర్ణ అభివృద్ధి చెందిన తెలంగాణను బీజేపీ ద్వారానే సాధించడం.ఈ ఉద్యమ కార్యాచరణలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గారు, కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి గారు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారు తదితరుల చొరవతో కేంద్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహించింది.అదేవిధంగా ఈ ఆగస్టు 27న వీరభైరాన్‌పల్లిలో, సెప్టెంబర్ 2న పరకాల అమరధామంలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సెప్టెంబర్ 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17న కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటమని, పార్టీలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ చరిత్ర పునరుజ్జీవన యజ్ఞంలో భాగస్వామ్యం కావాలని డా. బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విమోచన ఉత్సవ కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, విమోచన కమిటీ సభ్యులు కప్పర ప్రసాద్ రావు, సందీప్ సాయి, అధికార ప్రతినిధి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్దెలమ్మ దేవాలయంలో నూతన వినాయక,శివలింగ ప్రతిష్టాపన

**- గోశిక స్వామి, దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు**

**చౌటుప్పల్ ఆగస్టు 26 వార్త వేదిక సూర్య.** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని మణికంఠ నగర్ లో శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయంలో పదవ వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా గణపతి పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, వరసిద్ధి వినాయక నందీశ్వర సహిత శివలింగ మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవం బుధవారం నిర్వహించారు. శివన నక్షత్ర యుక్త, తులా లగ్నమున యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, పూర్ణాహుతి ఆశీర్వచనము మొదలగు కార్యక్రమాలు తదనంతరము తీర్థ ప్రసాద వితరణ జరిగింది. 27న శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం నుండి అమ్మవారికి మహిళా భక్తులచే బోనాలతో బొడ్రాయి చుట్టూ తిరిగి మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించే కార్యక్రమం ఉంటుందని అనంతరము అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం జరుపబడునని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు గుర్రం నరసింహ, కార్యదర్శి గోశిక అంజయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు, మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు బడుగు ప్రకాష్,ఉపాధ్యక్షులు వనం రాజు, చిక్క నరహరి, సహాయ కార్యదర్శి కందగట్ల ఆనంద్, సుంకి రవికుమార్, గోశిక కరుణాకర్, పిల్లలమర్రి యాదగిరి, గోశిక భాస్కర్,



కర్నాటి శ్రీనివాసులు, కడవేరు శంకరయ్య, రుద్ర యాదగిరి, కోడి వనిత, వనం జయశ్రీ, గడ్డం పద్మ , గోసిక సత్యనారాయణ, గోశిక రవి, గోశిక వెంకటేశం తదితరులు పాల్గొన్నారు





## నేడు జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి

**మోత్కూరు, ఆగస్టు 26 ( వార్త వేదిక సూర్య):** పెండింగ్ లో ఉన్న పి.ఆర్సీ , 6 డిఏలు, హెల్త్, మెడికల్, రీయంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని, టప్రా జిల్లా కార్యవర్గ సభ్యులు యామగాని బుగ్గయ్య, డి సోమేశ్వర్ లు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ఉద్యోగ జేఏసీ, పెన్షనర్ల జేఏసీ సంయుక్తంగా ఈనెల 27న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ఉద్యోగులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మృతురాలు కుటుంబానికి అండగా నిలిచిన మాజీ జెడ్పిటిసి ఏవి రెడ్డి

**నాంపల్లి :** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే ముత్తి రాములు సతీమణి అండాలు అనారోగ్యంతో బాధపడుతూ మరణించినట్లు సమాచారం తెలుసుకున్న నాంపల్లి మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి అండాలు పార్థివ దేహం పై పూలమాలలు వేసిన అనంతరం కన్నీరు మున్నీ రుగా విలపించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అత్యవసర ఖర్చులకోసం పదివేల రూపాయలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ నాంపల్లి పట్టణ సర్పంచ్ పెర్మాండ్ల శైలజ శ్యాంసుందర్, నాంపల్లి ఉపసర్పంచ్ నిర్మల, త్రివేణి సంగమం సోషల్ వర్క్ సొసైటీ చైర్మన్ ఈద శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుంగ రమేష్, 12వ వార్డు మెంబర్ మాజీ ఉపసర్పంచ్ ఎదుళ్ల రాములు, ఎనిమిదవ వార్డు మెంబర్ గాదే పాక వైష్ణవి శ్రీకాంత్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు నాంపల్లి సంజీవ, ఎదుళ్ల పృధ్వి రాజ్, ప్రేమ్ కుమార్, నారిమల శివ, తదితరులు పాల్గొన్నారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**